నెలనెలా నవ్వుల పండగ

శిధిలావస్థలో ఉన్న ఓ గుడిని పునర్మించడానికి ఓ ధనవంతుడు నిశ్చయించుకుని గుడికెళ్ళాడు. పూజారితో చెప్పాడు.

"అయిదువేల రూపాయలిస్తాను. బాగుచేయించండి.."

పైనుంచి ప్లాస్టర్ రాలి ఆ సంపన్నుడిమీద పడింది.

"సరే! పదివేల రూపాయలు ఇస్తాను"

మళ్ళీ అతని నెత్తిమీద ఇంకాస్త పెద్ద ప్లాస్టర్ ముక్క పడింది. దాంతో అతను పూజారితో చెప్పాడు.

"గుడిమీద పాడైనట్లుంది.. ఇరవై వేల రూపాయలిస్తాను.."
పూజారి వెంటనే తలపైకెత్తి చూసి అరిచాడు..

"దేవుడా..! మళ్ళీ ఈయన నెత్తిమీద కొట్టు..!"

చౌచౌ... పెరుకొచ్చిన నవ్వులు

"మీ ఇంట్లో ఎలుకలు ఎక్కువగ ఉన్నాయా ఏమిటి?"

"ఎందుకలా అడిగావు?"

" మరేం లేదు..గొడుగు నిండా చిల్లులుంటేనూ..

" ఓ..అదా..!? వర్షం పడేదీ లేనిదీ తెలియాలని నేనే అలా పెట్టా.."

****

చెరువు ఒడ్డున ఒంటరిగా ఉందో కప్ప. బోరుకొట్టి ఆ పక్కనే చాపమీద కూర్చున్న స్వామీజీ దగ్గరకి వెళ్ళింది.

"స్వామీ.. నాకు ఒంటరితనం చాలా చిరాగ్గా ఉంది. నా భవిష్యత్తు చెబుతారా?" అని అడిగింది.

"త్వరలోనే నువ్వు..నీ గురించి అన్నీ తెలుసుకునే అమ్మాయిని కలుస్తావు" అన్నాడు స్వామీజీ.

కప్ప ఆనందానికి హద్దుల్లేకపోయింది.

ఎగిరి గంతులేసింది.

"అంటే స్వామీ..నేనో అమ్మాయిని కలుస్తానన్న మాట .."

అవునని తలూపాడు స్వామీజీ.

"ఎక్కడ స్వామీజీ..?"

"ఆ అమ్మాయి బయాలజీ క్లాసులో.."

"????"

****

ఇంటర్వ్యూ జరుగుతోంది..

అధికారి: మీకు గర్ల్ ఫ్రెండ్స్ ఉన్నారా?

రమేష్: లేరు

అధికారి: ఇప్పటివరకూ మీరు ఎవరినైనా ప్రేమించారా లేదా ఎవరైనా మిమ్మల్ని ప్రేమిస్తున్నారా?

రమేష్: అబ్బే లేదండీ..

అధికారి: అంటే ముందు ఉద్యోగం తెచ్చుకుని తర్వాత ప్రేమించలనుకుంటున్నారా?

రమేష్: నాకు కెరీరే ముఖ్యం.. తర్వాతే ప్రేమా దోమా. అయిన అమ్మాయిల వెనక తిరగడం, కబుర్లు చెప్పడం..ఇవన్నీ నాకు చేతకావు లెండి..

అధికారి: సారీ మీ కీ ఉద్యోగం ఇవ్వలేం. మీకు కమ్యునికేషన్ స్కిల్స్ లేవు. మీమీద మీకు నమ్మకం కూడా లేదు. ఇప్పటి వరకూ ఒక్క అమ్మాయిని కూడా ప్రేమలో పడేయలేని వాళ్ళు మా ప్రోడక్ట్ను ఎలా అమ్ముతారు.. యు ఆర్ రిజెక్టెడ్."

****

"అరే అబ్బాయ్.. ఈ టివీ వాళ్ళకి నేనెలా తెలుసురా?"

" ఏమైందే బామ్మా..?"

" ఆ టివి అమ్మాయి అయిదు నిమిషాకోసారి..మీరిప్పుడు భక్తి ఛానెల్ చూస్తున్నారు అంటోంది నాతో. నేను ఈ చానెలే చూస్తున్నట్లు ఎలా తెలిసిందోరా అబ్బీ.."

COMMENTS